విద్యార్థుల విషయాలు:

# విద్యార్థి ఉద్యమము

శ్రీ జి. యల్. నాయుడు

ఏకోత్తరమందో విద్యార్థుల యే పెద్దపట్టణములో నో కూడి విద్యావంబంధమైన, ఉద్యోగసంబంధమైన కోర్కెలుకోరుతూ ప్రభుత్వ జాతీయతతో ఉత్తేజితులై పాలంగుండా బ్రిటిషువారు. వారిదరుపులు మాకొద్దు అనే విప్లవస్థాయికొచ్చేదికాదు. ఒక మనంపూర్ణ శక్తిగా విద్యార్థియుతంగా అనాటి విద్యార్థులు విద్యాలయము కాలేకపోయారు. కాని బెంగాల్ విభజనను సహించక అసహ్యించుకొని ఒక్కుమ్మడిగా విభజన వ్యతిరేక ఉద్యమంలో పాల్గొని దిగ్విజయముచేసి విద్యార్థియుతమైన, విప్లవయుతమైన, సమష్టి శక్తిగా విద్యార్థి ఉద్యమం బయలుదేరింది. అనాటి విద్యార్థి ఉద్యమాశయం ఐక్య వంగరాష్ట్రమేకాదు; సమైక్య సర్వ స్వతంత్ర భారతావని. దానికొరకే విద్యార్థి ఉద్యమము పుట్టినపటులో అతిశయోక్తి అణుమాత్రమైనలేదు అవిప్లవకోవకుడిపోనే. ఆ ఆశయ ఆదర్శం సాధన సంపాదనకోసమే కాలేజీలను బహిష్కరించటమేకాదు. విదేశవస్తువులను దహించాడు; అంతేకాదు హోమ్‌రూలు ఉద్యమంలో దుముకారు: దుముకటమేకాదు. యీనాటివరకు పాటు పడుతూ [illegible]

అని ప్రతిభారతీయునకు అన్యస్వత్వమని ప్రబోధించినది. తప్పునివరి విపరీత పరిస్థితులలో దేశవిభజన అంగీకరించిందేకాని లక్ష్యాన్ని విస్మరించికాదు. నేడు ఖండఖండాలైన భరతవర్షము అచిరకాలములో తిరిగి అఖండంకాగలదని గాంధీజీ విశ్వాసము. ఇదే ప్రతి జాతీయవాది దృఢవిశ్వాసం. ఈ విశ్వాసంతోనే ఈ ఆశయంతోనే భవిష్యత్తులో కూడ యింతకు ముందు కనపరచిన దీక్షతోనే, దృష్టితోనే, దృఢసంకల్పముతోనే పట్టుదలతో నేవచేసి సమైక్య సర్వ స్వతంత్ర భారతావని అవతరింపజేసి ప్రజాస్వామిక రైతు కూలీ ప్రజారాజ్యము స్థాపించుదామని ప్రపంచానికి చూపుదామని విప్లవవిద్యార్థి వీరులు నేడే ప్రకటించాలి. ప్రతిజ్ఞ తీసుకోవాలి; నిశ్చయించుకోవాలి; విద్యయానికిరావాలి; నూతన మహోదయకాలానికి వైతాళికులై పెడగొండాలి.

[illegible]

## విద్యార్థులకు విజ్ఞప్తి

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఎ. యస్. ఆర్. కృష్ణ ఇట్లు ప్రకటించుచున్నారు.

### విద్యార్థి కాంగ్రెసులో చేరండి

విద్యార్థి కాంగ్రెసు విద్యార్థుల హక్కుల కొరకు [illegible]

### పోటీ సంఘము

మేనెల 4 తేదీన ఏలూరులో జరిగిన ఆంధ్రరాష్ట్ర విద్యార్థికాంగ్రెస్ కార్యవర్గసమావేశంనుండి 6 గురు సభ్యులు [illegible]

### శ్రీ జి. లింగారెడ్డి నిరశనవ్రతం

బందరు, గుంటూరు, నెల్లూరు మొదలగు కాలేజీలలో విద్యార్థులకు జరుగుచున్న అన్యాయాలను [illegible] శ్రీ జి. లింగారెడ్డిగారు 18 తేదీనుండి నిరశనవ్రతం ప్రారంభించారు. [illegible]

—మా ప్రత్యేకవిలేఖరి

# చిత్రజగత్

"టార్చ్"

### "పర్బత్-పే-అప్నా డేరా"

ఈ చిత్రాన్ని హైక్లాస్ అనేకారంపయా. మన కర్తంకాఃపి. మనం విమర్శించతలచిన అన్నీ హైక్లాసే హాల్లో అందరూ నవ్వుతుంటారు [illegible] అన్నీ హైక్లాస్ అనేస్తారు. అలా అనకపోతే "నీకు అర్థంకాలేదుపోవోయ్" అనేస్తుంది కల్చర్డ్‌బృందం. కాని, కొంచెం తప్పుల్ని చెప్పే వీపతం అత్మవంచన అవుతుందంటాను.

శాంతారాం గొప్పవాడే. మంచి చిత్రాలు తీసినవాడే. కాని, చిత్రాలు మంచివైనందువల్ల శాంతారాం గొప్పవాడయ్యాడా - శాంతారాం గొప్పవాడైనందువల్ల ఆయన చిత్రాలు మంచివయ్యాయా అనేది ప్రశ్న. ఇక్కడే చిక్కంతా. ఆయనే గొప్పవాడంటే మరి, ఆయనతీసిన చిత్రాలుకొన్ని అపజయంపొందడానికి కారణం? శాంతారాం స్టాండర్డ్‌లో చూచినా పర్బత్-పే-అప్నా డేరా ఉత్తమచిత్రం అనడానికి వీల్లేదు.

మొట్టమొదట అపజయం కథా సంవిధాన విషయంలోనే. స్క్రీన్‌ప్లే కలిగినభాగం యీ కథలో ఏమూలలోనూ కనిపించడంలేదు. [illegible]

[illegible]

వెంకట్రామా పిక్చర్స్‌వాళ్ళ బ్రహ్మరథం పామూ వ్యవధంకాకపోవడంవల్ల కదలనంటే కదలనని ఆగిపోయారంట. కాని, యీలాంటి మొండివాళ్ళని లాగి యివతం ఎవరెయ్యాంటి' చిత్రపాయని పెద్ద అన్నారు. చిత్రం త్వరలో వచ్చేస్తుంది లెండి.

• • •

న్యూ త్రీక్ ప్రొడక్షన్స్ 'ధర్మాంగద' లేక 'పాముపాట' రాబోతూంది. ఇందులో కృష్ణవేణి కొత్తపెళ్ళుగుర్ని చూపెట్టిందని పుకారు.

• • •

[illegible] చిత్రాన్ని కొందరు [illegible] ఆయన ఆసనం కోసం చూస్తున్నారు. ఆ ఆకారమూ, ఆ వర్చ స్వాలీనం [illegible]

• • •

భారతదేశ సుప్రసిద్ధనటుడు పృథ్వీరాజ్ నాటక ప్రదర్శనకోసం యీమధ్య ప్రత్యేకంగా వ్రాయించిన "[illegible]" అనే గాథను చిత్రం తీయబోతారని తెలుస్తోంది.

## సమావేశాలు

★

ఆగస్టు 11 తేదీన ఆంధ్రరాష్ట్రీయ జాతీయ కార్మికసంఘాల సమావేశం తెనాలి [illegible] లో జరుగును.

తెనాలిపట్టణ కేంద్రకార్మికకాంగ్రెస్ ద్వితీయ వార్షికోత్సవము ఆగస్టు 12 తేదీ జరుగుతుంది. [illegible] అఖిలభారత [illegible] అధ్యక్షత వహింతురు.

* * *

ఆగస్టు 9 తేదీన కావలిలో [illegible] సేవాదళ సంస్థాపనోత్సవము శ్రీ ఎ. సి. రెడ్డిగారి అధ్యక్షతన జరుగుతుంది.

* * *

కాందాంతరాలవల్ల వాయిదావేయబడి యున్న నెల్లూరుజిల్లా అర్యసమాజ మహాసభ జూలై 27 దిన ఆత్మకూరు [illegible] శ్రీ ఎ. సి. రెడ్డిగారి అధ్యక్షతన [illegible] 3 గంటలకు జరుగుతుంది. జమీన్ రైతు ప్రధాన సంపాదకులు శ్రీ నెల్లూరు వెంకట్రామానాయుడుగారు [illegible] ప్రారంభిస్తారు. [illegible]

---

IN THE COURT OF THE DISTRICT JUDGE, NELLORE.

O. P. No. 59 of 1947

In the matter of the guardianship of Avula Suryaprakhasa Rao, Subbarayudu and Nagaraju minors:—

*Petitioner.*

Avula Saraswathamma

*Respondents.*

1. Avula Krishnamurthy
2. Alanduru Nagarathnamma

Notice by publication to the above respondents and all others concerned.

The petitioner herein has applied to this court under sections 10 and 39 of the guardian and wards act that she or the 2nd respondent may be appointed as the guardians for the above named three minors and for directing 1st respondent to produce the minor Suryaprakasa Rao before the Court and hand him over to the petitioner or 2nd respondent. Any one interested in the said matter may appear in Court on 30-7-47 and file their objections if any.

W. Vasudevaiah,
Pleader for Petitioner.

# ❀ వార్తలు ❀

సంస్థానప్రజామండలి కార్యవర్గంనుండి పండిట్ నెహ్రూ రాజీనామా ఇచ్చారని తెలుస్తూంది.

• • •

హైస్కూళ్ళలో సంస్కృతవిద్య కూడా ప్రవేశపెట్టడానికి మద్రాసుప్రభుత్వం త్వరలో నిశ్చయిస్తుందట.

• • •

సింధుగవర్నరుగా సర్ ఫ్రాన్సిస్‌మూడీ, సరిహద్దురాష్ట్రం గవర్నరుగా సర్ జార్జికన్నింగ్‌హాంను పాకిస్తాన్ రాష్ట్రాల గవర్నర్లుగా ముస్లింలీగ్ నియమిస్తుందని పుకారు.

• • •

ఉపాధ్యాయులనమ్మె వహించరాదట. అందుచేత సమ్మెచేసేవకాలంలో తీసుకొనవలసిన చర్యలను గురించి అధికారులకు మద్రాసుప్రభుత్వం ఆజ్ఞయిచ్చినట్లు తెలుస్తూవుంది.

• • •

ఇండోనీషియా రిపబ్లిక్ అధికారులు ఇండియాకు దానముచేసిన వాగ్దానం ప్రకారం 750000 టన్నుల బియ్యం పంపడానికి ప్రయత్నిస్తారట.

• • •

అమృతసర్‌లో విపరీత విపత్కరపరిస్థితులు యేర్పడ్డాయని పంజాబ్‌ప్రభుత్వ[illegible] ప్రకటించినట్లు తెలుస్తోంది.

• • •

బెంగాల్‌ప్రభుత్వం నేతాగుర్తించతప్ప మిగతా రాజకీయ ఖైదీలందర్నీ ఆగస్టు పదహేనులోగా కూడా విడుదల చెయ్యడానికి ఉత్తర్వుజారీచేస్తుందనివదంతి.

• • •

నాగరిలిపిలో హిందీభాషయే భారతదేశం జాతీయభాష కావాలని రాజ్యాంగపరిషత్తులోని సభ్యులు నిశ్చయించారట.

• • •

వచ్చే 3 నెలలవరకు మద్రాసురాష్ట్రంలో రేషనుభయమేమీలేదని ప్రభుత్వవర్గాలు అనుకుంటున్నవట.

• • •

ఆగస్టు 15 తేదినాటికి బ్రిటీష్‌వారు [illegible] అధికారాన్నివదలి వెళ్లనున్నారు. గనుక ఆనాడే నైజాంప్రభువు స్వతంత్రతను ప్రకటించవచ్చునని నిజాంప్రభుత్వ న్యాయశాస్త్ర సలహాదారుడు సలహా యిచ్చారట.

• • •

అస్త్రావర్త విమానప్రమాదంలో దెబ్బతిన్న కేంద్ర కార్మికసభ్యుడు జగజీవన్‌రాం హాస్పిటల్‌లో ఇలా సాగానే చికిత్సపొందుతున్నారట.

• • •

ఇండోనీషియా ప్రభుత్వ వైఖరిని గురించి బ్రిటన్, ఆస్ట్రేలియా, ఇండియా, అమెరికాలకు తెలియజేయడానికి మాజీ ఇండోనీషియా ప్రధాన మంత్రి డాక్టర్ షారియర్ యిండియాకు వస్తున్నారు.

• • •

పాకిస్తాన్ ప్రభుత్వోద్యోగులకు వసతిసౌకర్యాలు చూపే నిమిత్తం కరాచీలోని స్కూళ్ళనూ, కాలేజీలను ఆగస్టు నెలంతా మూసివుంచడానికి సింధు ప్రభుత్వం నిర్ణయించింది.

• • •

అమెరికాదేశం అన్నిటికంటె పెద్ద బాంబును తయారుచేయిస్తున్నది. దీనిబరువు 42000 టన్నులు. త్వరలోనే దీన్ని పరీక్షచేస్తారట

• • •

భారత స్వాతంత్ర్య సంసిద్ధి దినోత్సవాన్ని జయప్రదంగా జరిపించడం నిమిత్తం మద్రాస్ జిల్లా కాంగ్రెస్ సంఘంవారు ఒక ప్రత్యేక సంఘాన్ని నియమించారని తెలుస్తూంది. ఆగస్టు 15 తేదీని సెలవుదినంగా ప్రకటించాలని వీరు ప్రధాన మంత్రికి విజ్ఞప్తి చేస్తారట

• • •

ఆగస్టు 15 వ తేదీ స్వాతంత్ర్య సంసిద్ధి దినోత్సవం సందర్భంలో మద్రాసు ప్రభుత్వం కొంతమంది ఖైదీల శిక్షలను రద్దుచేయాలని యోచిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తూంది.

• * •

# విజ్ఞాన కిరణాలు

డార్లైన్ అనే ఆయనకు 1929 లో ఓ కుర్రాడు పుట్టాడు. అతనికి నాలుగేళ్ళకే మీసాలూ గడ్డమూ పెరిగిపోయి. అయిదోయేట ముసలాడై ఆరోయేట చచ్చిపోయాడట.

+ + +

చర్చిల్ పుట్టుకనుగురించి పార్లమెంటులో ఒకనాడు విమర్శవచ్చింది. అమెరికా బ్రిటన్ల బాంధవ్యాభివృద్ధి కోసం నేటి అమెరికాయిద్దర్ని కాయిస్తున్నానని సమర్థించుకున్నాడట చర్చిల్.

+ + +

కోహినూర్ వజ్రం ఆంధ్రదేశ భాగ్యంనుంచి, ఆంధ్రచక్రవర్తులు సంపాదించారు. తరువాత మహమ్మదీయులూ, వాళ్ళనుంచి బ్రిటీష్‌వాళ్ళు లాక్కుపోయారు.

+ + +

యుద్ధానికిముందు ఇంగ్లండులో 5,000,000మంది పొగత్రాగే స్త్రీలు వుండేవారు.

+ + +

ఆమ్‌స్టర్‌డాంలోవున్న డాక్టర్ ఆల్బర్ట్ అనే ఆయన ప్రపంచంలోకెల్లా పొడుగైనవాడు. ఆయనెత్తు 9 అ. 3½ అంగుళాలు.

+ + +

అహమదాబాద్ జెయిల్లో నెహ్రూవ్రాసిన 'డిస్కవరీ అఫ్ యిండియా' అనే గ్రంథాన్ని నేషనల్ థియేటర్స్‌వాళ్ళు చిత్రించి అఖిల ఆసియా మహాసభలో ప్రతినిధులకు చూపించారట.

+ + +

1942-43 లో హిందూదేశ ఫిలింఆదాయం 352 లక్షలు. 1943-44 లో 596 లక్షలు. 1944-45 లో 682 లక్షలు. 1945-46 లో 788 లక్షలు.

+ + +

మేజర్ ఎర్నెస్ట్ నార్వే అనే ఒక రన్నింగ్ ఛాంపియన్ రోజుకు 95 మైళ్లవంతున కాన్స్టాంటినోపిల్‌నుంచి కలకత్తాకు పరుగెత్తివచ్చి మళ్ళీ వెళ్ళేడు. రానూ, పోనూ మొత్తం 5626 మైళ్లు పరుగెత్తాడు.

+ + +

సుప్రసిద్ధ నీగ్రో గాయక నటకుడు పాల్ రాబ్సన్ ఫిలిముల్లో నటించడంమాని, ప్రస్తుతం అమెరికాలో ప్రబలుతున్న రంగుభేదాన్ని రూపుమాపడానికి ప్రచారం చేస్తున్నారట

+ + +

ఇంగ్లండుదేశంలో పూర్వంనుంచే పేరుబడ్డ కుక్కజాతి ఒకటుంది. ఆజాతికుక్క బరువు 200 పౌండ్లు- ఎత్తు 33 అంగుళాలు.

+ + +

పేరుబడ్డ తారామణి "స్నేహప్రభ" ఇంగ్లండు వెళ్ళి అక్కడిచిత్రాల్లో చేరడానికి ప్రయత్నించిందట. ఆచిత్ర నిర్మాతలు ఆమెకు ఎక్స్ట్రావేషంకూడా యివ్వలేదట.

---

యీ నెల 20 వ తేదీ రాత్రి పెద్దఎత్తున డచ్ సేనలు ఇండోనీషియాపై నిరంతరంగా దాడి ప్రారంభించాయని తెలుస్తూంది.

• • •

పాకిస్తాన్ రాజ్యాంగ పరిషత్తును బహిష్కరించడానికి శిఖ్ఖులు నిర్ణయించుకున్నారట.

• • •

ఇండియా పరిషత్తు కాంగ్రెస్ పార్టీకి నాయకుడుగా పండిత నెహ్రూను ఎన్నుకొనేందుకు కాంగ్రెస్ కార్యవర్గం నిశ్చయించిందని తెలుస్తోంది. యీయనే ప్రధానిగా కూడా వుంటారు.

• • •

నిజాం సంస్థానంలోని కల్లోలాల సందర్భంలో అక్కడి బాధిత ప్రజానీకానికి సహాయ పడ్డానికి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు యన్. జి. రంగాగారు కొన్ని ఉపసంఘాల్ని నియమించారట

• • •

1947 సంవత్సరంలో ఆంధ్రాయూనివర్శిటీ ఎస్. ఎస్. యల్. సి. పరీక్షకు హాజరైనవారిలో 1404 మంది మాడరేషన్ జరిగిన పిమ్మట, 3634 మంది దానికి ముందు ఉత్తీర్ణులయ్యారు. యీ సంవత్సరం నూటికి 45.4 వంతు మంది ప్యాస్‌అయ్యారు.


# వార్షికోత్సవము

## 27_7_47 నాడు మూడోసంవత్సర ప్రారంభము

ఈసంతోష సమయమున మాఅభిమానులకు నూతన అభినందనాలు.

మీ ఆదరము యీసంవత్సరము మునుపటికన్న యినుమడించుగాకయని ఆశించుచున్నాము.

మన పరస్పరాభిమానం అభివృద్ధిజెందుతున్నందుకు ధన్యవాదములు

వార్షికోత్సవవారమున 30-7-47 నుండి 6-8-47 వరకు

ప్రతివస్తువు తగ్గింపుధరతో యివ్వబడును.

ఎలిగెంటుస్టోర్సు—నెల్లూరు.


Printer, Publisher & Managing Editor N. V. Rama Naidu, Zamin Ryot Power Press 176 Dandavari St. & 99 Thuparajuvari St., Nellore

